అనాథ విద్యార్థులకు నోట్ పుస్తకాలు

విద్యార్థులకు నోట్‌పుస్తకాలను అందజేస్తున్న థామస్

ఆర్కేపురం, ఆగస్టు 25 : కోల్డ్‌వెల్ రిచర్డ్ బ్యాంకర్ ఎల్సీస్ సంస్థ హైదరాబాద్ హెడ్ క్వార్టర్స్ –గ్లోబల్ హెడ్ థామస్ ఎల్బీనగర్‌లోని అనాథ గృహంలోని 115 మంది విద్యార్థులకు రూ.1.50 లక్షల విలువగల రేషన్, బుక్స్, స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గృహంలోని 115 మంది విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరానికి అవసరమైన వస్తువులను అందజేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో చదువు పూర్తి అయిన తర్వాత తమ కంపెనీలో ఇంజినీరింగ్, అకౌంట్స్ విభాగాల్లో అర్హత కలిగిన విద్యార్థులకు ఉద్యోగాలు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ అధ్యక్షుడు మార్గం రాజేశ్, కంపెనీ ప్రతినిధులు ఆశిశ్, రమాకాంత్, రమేశ్, నరేశ్ తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

వైద్యశిబిరంలో వైద్యపరీక్షలు చేయించు కుంటున్న సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు చిల్కూరి రాంరెడ్డి

సైదాబాద్, ఆగస్టు 25 : పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ప్రయోజనకరమని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్, భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో శంకేశ్వరబజార్ చౌరస్తాలోని శ్రీభవానీ శంకర దేవాలయ ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య పరిరక్షణ ఎంతో అవసరమని అన్నారు. వైద్య శిబిరంలో ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, గైనకాలజీ, జరనల్ ఫిజీషియన్, ఫిజియో థెరపీ వైద్యులు పాల్గొని స్థానికులకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. ఈ వైద్య శిబిరంలో శ్రీభవానీ శంకర దేవాలయ కమిటీ అధ్యక్షుడు చిల్కూరి రాంరెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

లేమూరులో నిర్వహించిన గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠామహోత్సవంలో సబితారెడ్డి

కందుకూరు, ఆగస్టు 25 : ప్రజలపై గ్రామ దేవతల ఆశిస్సులు ఉండాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కోరారు. లేమూరు గ్రామంలో గ్రామ దేవతలు పోచమ్మ, మైసమ్మ తల్లుల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఆమె పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భగవంతుని కృప ప్రతి ఒక్కరిపై ఉండాలని అమ్మదయ ఉంటే అన్ని ఉన్నట్లేనని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. మాజీ ఉప సర్పంచ్ సురుసాని కొండల్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎలుక మేఘనాథ్‌రెడ్డి, గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ ఢిల్లి గణేశ్, గల్వి జైపాల్, సంజీవరెడ్డి, మహేందర్, నారాయణ, అర్జున్, శ్రీధర్, నవీన్, జంగయ్య పాల్గొన్నారు.

● ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితారెడ్డి

కందుకూరు మండల పరిధిలో బోనాలు..

కందుకూరు మండల కేంద్రంతో పాటు నేదునూరు, అగర్‌మియగూడ, జైత్వారం గ్రామాలలో ఉదయం అమ్మవారికి బోనాలను సమర్పించారు.అనంతరం తొట్టెల ఊరేగింపులను నిర్వహించారు. మండల కేంద్రంలో నవతంరం యూత్ సభ్యులతో పాటు మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు ప్రశాంత్‌చారి, తాళ్ల కార్తీక్, సొడపు వెంకటేశ్‌గౌడ్, యూత్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు బొక్క దీక్షిత్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి కుంచకూరి వెంకటేశ్వర్లు గుప్త, మాజీ ఉప సర్పంచ్ గుండ్ర సుదాకర్‌రెడ్డి, మండల బీజేపీ కార్యదర్శి అంజిరెడి తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో అమ్మవారికి బోనాలను సమర్పిస్తున్న భక్తులు

కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

సౌభాగ్యనగర్ కాలనీలో ప్రహరీని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

వనస్థలిపురం, ఆగస్టు 25 : శివారు కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం సౌభాగ్యనగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీహాల్ ప్రహరీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రాధాన్యతా క్రమంలో అన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు. వర్షాలకు దెబ్బతిన రహదారులకు మరమ్మతులు చేపడుతున్నామనని, కాలనీల్లో జరిగే అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బొమ్మ రఘురాంనేత, శ్రీధర్‌రావు, నందకిశోర్, ఆంజనేయులు, లక్ష్మణ్, సురేశ్, చిత్తరంజన్, రఘురాం, శ్రీశైలం తదతరులు పాల్గొన్నారు.

మలక్‌పేట ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన నాయకులు

మలక్‌పేట పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి. నరేశ్‌ను ఆదివారం అక్బర్‌బాగ్ డివిజన్‌కు చెందిన న్యాయవాది సుశీల్ అగర్వాల్ ఆధ్వర్యంలో పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సునీల్ అగర్వాల్, దీపక్ అగర్వాల్, అశీశ్ శర్మ, రాహుల్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

– సైదాబాద్, ఆగస్టు 25

కాలనీ అసోసియేషన్ భవనానికి నిధులు కేటాయించాలి

టెలిఫోన్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అరవిందశర్మ

ఆర్కేపురం, ఆగస్టు 25 : ఆర్కేపురం డివిజన్ టెలిఫోన్ కాలనీ రోడ్డు నం.1లోని కాలనీ అసోసియేషన్ భవనానికి నిధులు కేటాయించాలని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవిందశర్మ అధికారులను కోరారు. టెలిఫోన్ కాలనీలో గత ప్రభుత్వంలో విడుదల చేసిన రూ.44లక్షల నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం అరవిందశర్మ కాలనీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, స్థానిక బీఆర్ఎస్ నాయకులు జగన్మోహన్ రెడ్డి, శ్యాంగుప్తాతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి భవన నిర్మాణం కోసం రూ.35లక్షలు కేటాయించడం జరిగిందని, ఆ నిధులు సరిపోక పోవడంతో పనులు సగంలో ఆగిపోయిన విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న సబితాఇంద్రారెడ్డి భవనం పూర్తి చేయడానికి నిధులు కేటాయించాలని అధికారులను ఆదేశించినట్లు అరవిందశర్మ తెలిపారు. చిన్నపాటి వర్షానికే సరస్వతి దేవాలయం రోడ్డు నీటి మునిగి వరద నీరు దేవాలయంలోకి, ఇండ్లలో నీరు చేరుతుడడంతో ఆ విషయం తెలుసుకున్న సబితారెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.44లక్షలు శాంక్షన్ చేయించానని, అంతలోనే ఎన్నికకల కోడ్‌రావడంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయ్యాయని చెప్పారు. అట్టిపనులు ప్రారంభమయ్యాయని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెవాలని ఆయన కోరారు.

క్రిష్ణస్వామి జయంతిని జయప్రదం చేయాలి

కందుకూరులో మాట్లాడుతున్న సురేందర్

కందుకూరు, ఆగస్టు 25 : హైదరాబాదు మాజీ మేయర్ రచయిత, విద్యావేత్త ముదిరాజ్ వ్యవస్థాపకులు కొర్వి క్రిష్ణస్వామి జయంతి మహోత్సవాలను జయప్రదం చేయాలని ముదిరాజ్ మహాసభ యువత మండల అధ్యక్షుడు కొర్వి సురేందర్ ముదిరాజ్ కోరారు. మండల కేంద్రంలో ముదిరాజ్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ఈ నెల 26వ తేది సోమవారం ఉదయం 11గంటలకు సికింద్రబాద్‌లోని ముదిరాజ్ సఘం న్యూబోయినపల్లిలో నిర్వహించే జయంతి సభకు ముదిరాజ్‌లు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం భారీ ర్యాలీగా వెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ, రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు మల్లేశ్ ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్, రాజుముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూరులో నేటి నుంచి విగ్రహాల ప్రతిష్ఠ

తిమ్మాపూరులో పూర్తయిన దేవాలయం

కందుకూరు, ఆగస్టు 25 : తిమ్మాపూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో నేటి నుంచి విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాలు జరుగుతాయి. ఈ నెల 28వ తేది వరకు కార్యక్రమాలను నిర్వహించడానికి నిర్వాకులు ఏర్పాట్లను పూర్తి చేశారు, శివ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీగణపతి, సుబ్రహ్మణ్య, శివ, నంది, శ్రీలలిత త్రిపుర సుందరీ, ఆంజనేయ, నాగ, శిఖర, నవగ్రహ, ధ్వజస్తంభ, దేవాతా మూర్తుల, యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ బ్రహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చండీ ఉపాసకులు రేవల్లి రాజుశర్మ, పురోహితులు పేర్యాల హరికృపాల్ శర్మల ఆధ్వర్యంలో కమిటీ సభ్యుల సమక్షంలో నిర్వహిస్తారు. 25వ తేది సాయంత్రం ఊరేగింపుతో ప్రారంభమై, 26,27,28,తేదిలలో అన్నదానం, సమయానుకులంగా శివ స్తోత్ర, భగవద్గీ, భజనలు, సాంసకృతిక కార్యక్రమాలు జరుగుతాయి. 108 యజ్ఞ గుండాల హోమంతో పూజలు నిర్వహిస్తారు.

అల్కాపురిలో కాంగ్రెస్ నాయకుల సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న దేప భాస్కర్‌రెడ్డి

ఆర్కేపురం, ఆగస్టు 25 : సీఎం రేవంత్ రెడ్డి పాలనపై విపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారం మానుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ నాయకుల సమావేశం అల్కాపురిలోని భాస్కర్‌రెడ్డి నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను పక్కగా అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, పిట్ట హరినాథ్‌రెడ్డి, బండి మధుసూదన్‌రావు, తలాటి రమేశ్, మహేందర్, ముప్పిడి లింగస్వామిగౌడ్, యాదవ రెడ్డి, దుబ్బాక శేఖర్, జ్ఞానేశ్వర్‌యాదవ్, పటేల్, పాషా, షఫీ తదితరులు ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

కీసర, ఆగస్టు 25: అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..కీసరకు చెందిన సాయికుమార్ రెండు రోజుల క్రితం అదృశ్యమ య్యాడని కీసర పోలీసుస్టేషన్‌లో అతని తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులకు దర్యాప్తులో భాగంగా ఆదివారం భోగారంలోని ఓ చెరువులో సాయికుమార్ మృతదేహం కనిపించింది. ఆ మృతదేహాన్ని స్థానికుల సహాయంతో చెరువులోంచి బయటకు తీసి గాంధీ దవాఖానకు తరలించారు. కేసును కీసర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రణాళికా బద్ధంగా విద్యాబోధనతో ఉత్తమ ఫలితాలు

● జాతీయస్థాయిలో మాస్టర్‌మైండ్స్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ ● హర్షం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

తేజస్విని

ఎం.వెంకట లక్ష్మీనారాయణ

మలక్‌పేట, ఆగస్టు 25 : ప్రణాళికా బద్ధంగా విద్యా బోధన ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎంతో దోహదపడుతుందని దిల్‌సుఖ్‌నగర్ మాస్టర్‌మైండ్స్ కళాశాల బ్రాంచ్ అడ్మిన్ ప్రిన్సిపాల్ ఎస్.వెంకటేశ్వర్‌రావు, అకాడమిక్ ప్రిన్సిపాల్ ఆంజనేయరెడ్డి అన్నారు. ద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రకటించిన సీఎంఏ ఫైనల్, సీఎంఏ ఇంటర్ ఫలితాల్లో దిల్‌సుఖ్‌నగర్ మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు వారు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో వారు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల బ్రాంచ్ అడ్మిన్ ప్రిన్సిపాల్ ఎస్.వెంకటేశ్వర్‌రావు, అకాడమిక్ ప్రిన్సిపాల్ ఆంజనేయరెడ్డి మాట్లాడు తూ.. సీఎంఏ ఫైనల్ పరీక్షల్లో తేజస్విని జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించగా ఎం.వెంకట లక్ష్మీనారాయణ మూడవ ర్యాంక్ సాధించాడు, సీఎంఏ ఇంటర్ ఫలితాల్లో డి.చరణ్ జాతీయ స్థాయిలో 41వ ర్యాంక్‌ను, వై.సిద్ధార్థ 43వ ర్యాంక్, టి.విశ్వనాథరెడ్డి, ఎం.వరుణ్‌కుమార్ 46వ ర్యాంక్ సాధించినట్లు వారు తెలిపారు. ఈ ఫలితాలు మాస్టర్‌మైండ్స్ విద్యాసంస్థల్లో అందిస్తున్న విద్యాబోధనకు దర్పణం పడుతున్నాయని వారు పేర్కొన్నారు. కళాశాలలో అకాడమిక్ ప్రణాళిక, క్రమశిక్షణతో కూడిన విద్యా బోధన జాతీయ స్థాయిలో విద్యార్థులు ర్యాంకులు సాధించేందుకు ఎంతో దోహదపడ్డాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

28న కీసర జోనల్‌స్థాయి క్రీడలు..

కీసర, ఆగస్టు 25: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఆధ్వర్యంలో కీసరలో జోనల్‌స్థాయి క్రికెట్ సెలక్షన్స్ ఈనెల 28న స్వామి నారాయణ ఇంటర్ నేషనల్ స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు జడ్పీ ఉన్నత పాఠశాల కుషాయిగూడ పీడీ ప్రభాకర్ తెలిపారు. 14 నుంచి 17 సంవత్సరాల్లోపు బాలురకు శ్రీ స్వామి నారాయణ ఇంటర్నేషనల్‌లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సెలక్షన్స్ కీసర,కాప్రా మండలాల్లో చదువుతున్న ప్రభుత్వ,ప్రైవేట్ గుర్తింపు పొందిన పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులు అర్హులని 01-01-2011 తరువాత జన్మించిన వారు 14 సంవత్సరాల్లోపు 01-01-2008 తరువాత జన్మించిన వారు 17 సంవత్సరాల లోపు విభాగాలకు అర్హులని అన్నారు. ఆసక్తి గల క్రీడకారులు ఒర్జినల్ బోనఫైడ్, పాస్ ఫొటో అటెస్ట్,ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని సూచించారు. ప్రతి పాఠశాల నుంచి ప్రతి విభాగంలో నలుగురు క్రీడకారులు మాత్రమే తమ సొంత కిట్‌తో హాజ రు కావాలని సూచించారు. సెలెక్ట్ అయిన క్రీడాకారులు కీసర జోన్ తరుపున మేడ్చల్ జిల్లాస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. వయస్సు అర్హత కల్గిన జూనియర్ కాలేజీ విద్యార్థులు కూడా పాల్గొనవచ్చునని తెలిపారు.వివరాలకు డి. ప్రభాకర్ పీడీ కుషాయిగూడ ఉన్నత పాఠశాల ఎస్‌జీఎఫ్ జోనల్ సెక్రటరీ గారిని ఫోన్ నెంబర్ 9948263 609ను సంప్రదించాలని కోరారు.

ప్లాట్ల కబ్జాకు యత్నిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోండి

ప్లాట్ల డాక్యుమెంట్లను చూపిస్తున్న సోమలింగేశ్వర నగర్ ప్లాట్ల ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

మన్సూరాబాద్, ఆగస్టు 25: రిటైర్డ్ ఉద్యోగుల ప్లాట్లను కబ్జా చేయాలని చూస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సోమలింగేశ్వర నగర్ ప్లాట్ల ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు టి. చెంచల్‌రావు, కార్యదర్శి ఎంవీ రావు, కోశాధికారి వై. క్రిష్ణమూర్తి కోరారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధి బొమ్మలగుడి సమీపంలోని సోమలింగేశ్వర నగర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. బాగ్ హయత్‌నగర్ సర్వేనం. 180, 187లో పట్టాదారులు జెల్లా భిక్షమయ్య, జెల్లా అచ్చిలింగం లే అవుట్ చేసిన వెంచర్‌లో 1983వ సంవత్సరం నుంచి 1986 మధ్య కాలంలో 101 మంది ప్రభుత్వ ఉద్యోగులం ప్లాట్లను కొనుగోలు చేశామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నందున మా కార్యక్రమాల్లో బిజీగా ఉంటూ ప్లాట్ల వద్దకు రాలేక పోయామని తెలిపారు. ఇదే అదునుగా చూసుకుని కొందరు వ్యక్తులు కొత్తగా డాక్యుమెంట్లను సృష్టించి తమ స్థలాలను కబ్జాకు గురి చేయాలని చూసినప్పటికీ చట్టపరంగా ఎదుర్కొన్నామని తెలిపారు. అనంతరం మరో వ్యక్తి సర్వే నం. 180, 187లోని ప్లాట్లు తాను కొనుగోలు చేశానని వచ్చాడని తెలిపాడు. ఈ విషయంలో జిల్లా కోర్టుకు వెళ్లగా తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని తెలిపారు. తీర్పు తమకు అనుకూలంగా రావడంతో సదరు వ్యక్తి తాను వెనుక ఉండి సన్నిహితులతో హైకోర్టుకు వెళ్లారని.. హైకోర్టు సైతం 2018లో తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని తెలిపారు. ఈ భూముల విషయంలో సదరు వ్యక్తి హైకోర్టులో వేసిన ఇంప్లీడ్ పిటీషన్ డిస్‌మిస్ అయ్యిందన్నారు. సర్వేనం. 180, 187లో 101 ప్లాట్లకు సంబంధించిన దస్తావేజులు తమ వద్ద ఉన్నాయని.. ఇందులో 25 మంది ఇప్పటికే ఎల్ఆర్ఎస్ కట్టారని తెలిపారు. సదరు స్థలాలను చదును చేసేందుకు శనివారం ప్లాట్ల వద్దకు వచ్చిన తమను సదరు వ్యక్తి బెదిరింపులకు గురి చేశాడని తెలిపారు. ఈ విషయంపై హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. సదరు వ్యక్తి వలన తమకు ప్రాణభయం ఉందని తెలిపారు. కొనుగోలు చేసిన స్థలాల్లో ఇండ్లు కట్టుకుందామని వచ్చిన రిటైర్డ్ ఉద్యోగులమైన తమ భూములను కబ్జా చేయాలని చూస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించి బుద్వేల్ రైల్వేస్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న నవయువ యూత్ క్లబ్ సభ్యులు

మైలార్‌దేవ్‌పల్లి : కోల్‌కతా ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షుడు రమేశ్ రెడ్డి డిమాండ్ చేశారు. యూత్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించి, బుద్వేల్ రైల్వేస్టేషన్ వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సలహాదారులు కొంపల్లి జగదీశ్, రామారావు, ధనుంజయ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు

'పార్కు స్థలం ఎవరూ కబ్జా చేయలేదు'

మేడ్చల్, ఆగస్టు 25 : మేడ్చల్ మున్సిపాలిటీ 13వ వార్డులోని ఉమానగర్‌లో ప్లాట్ నంబరు 120లో ఉన్న పార్కు స్థలాన్ని ఎవరూ కబ్జా చేయ లేదని కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తెలిపారు. వారు ఆదివారం సమావేశమైన కమ్యూనిటీ హాల్‌ను కూల్చివేసి, పార్కు స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలను ఖండించారు. ప్లాట్ నంబరు 120లో ఉన్న పార్కు స్థలాన్ని తాము గుర్తించి, కాపాడుకుంటున్నామన్నారు. ఆ స్థలంలోని కొంత ప్రదేశాన్ని కమ్యూనిటీ హాల్ నిర్మించామని తెలిపారు. మిగితా స్థలాన్ని ఖాళీగా ఉంచి, వినాయక నవరాత్రిఉత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. కమ్యూనిటీ హాల్‌లో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణకు ఇచ్చామని తెలిపారు. దాదాపు 12 ఏండ్లుగా ఎలాంటి అద్దె కూడా తీసుకోవడం లేదని అన్నారు. 20 ఏండ్ల క్రితం నిర్మించిన కమ్యూనిటీ హాల్ రేకులు పాడై పోయి వర్షం పడితే కురుస్తుందన్నారు. దీంతో తాము కమ్యూనిటీ హాల్‌ను విస్తరించేందుకు, బాగు చేసేందుకు అంగన్‌వాడీ కేంద్రాన్ని మార్చాలని కోరామన్నారు. ఏడాది ముందు నుంచి ఈ విషయాన్ని చెబుతున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రంపై తమకు ఎలాంటి దురుద్దేశం లేదని, సేవలు పొందుతున్న మహిళలు ఆందోళన చెందవద్దని కోరారు. సొంత భవనం ఏర్పాటుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు లక్ష్మీనర్సింహ, వెంకట్‌రెడ్డి, ముణీందర్, పాండు, చంద్రశేఖర్‌రెడ్డి, భిక్షపతి, రంగారావు, శ్రీరాంరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కృష్ణాగౌడ్, సుధాకర్ రావు, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.